828) కల్యాణి

ప॥ పరమ పురుషుడు గోపాల బాలుడైనాడు। మురహరుడు ఎదుట ముద్దులాడీనిదివో॥

చ॥ వేదపురాణాలలో విహరించేదేవుడు। ఆదిమూలమైనట్టి అల బ్రహ్మము।
శ్రీదేవి పాలిటి చెలగే నిధానము।సేదదీరి యశోదకు శిశువాయ నిదివో॥

చ॥ ముక్కోటి నారదాదుల ముందరి సాకారము। అక్కజపు జీవులలో అంతర్యామి।
గక్కన బ్రహ్మకొడుకుగా గన్న పరమము। అక్కరతో వెన్నముచ్చట ఆటలాడీ నిదివో॥

చ॥ దేవతలగాచుటకు దిక్కైన విష్ణుడు। భావములు ఒక్కరూపైన భావతత్వము।
శ్రీవేంకటాద్రి మీద చేరియున్న ఆ వరదుడు।కైవసమై గొల్లెతల కౌగిళ్ళ నిదివో॥